RNI No - APTEL/2022/81596

# జనోదయ
janodaya

కరీంనగర్ గురువారం 19.03.2026 సంపుటి : 03 సంచిక : 103 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Thursday 19.03.2026 Volume: 03 Issue 103 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## జీతాలు తీసుకుంటూ సభకు రారా?



08

బీఆర్ఎస్ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారని, అధికారం పోయినా.. అహంకారం మాత్రం తగ్గలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు ఓడించి పక్కన కూర్చోబెట్టినా నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రైజింగ్‌ను వెకిలి చేస్తున్నవారికి.. రావణాసురుడికి పట్టిన గతే పడుతుందన్నారు. బుధవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం మాట్లాడారు.

# సవాల్

## •వచ్చే ఎన్నికల్లో గెలిచేది మేమే

## •బరాబర్ నేనే సీఎం..ఇదే మంత్రివర్గం

•బీఆర్ఎస్ నాయకులు అంతా కట్టకట్టుకుని రాండి.. ఇదే నా సవాలు.. రాసి పెట్టుకోండి.. ఎలా గెలుస్తారో నేను చూస్తా •అధికారం పోయినా.. అహంకారం తగ్గలేదు..•కుర్చీలో కూర్చోవాలనే యావ ఉంటే ఏదో ఒక పేపర్ తీసుకుని నా దగ్గరకు వచ్చి పక్కన కూర్చోండి.. నేను చాలా లిబరల్..•సభ జరగనప్పుడొచ్చి సీఎం కుర్చీలో కూర్చుని ఆనందించండి•వార్డ్ సభ్యుడైనా కాలేని హరీశ్.. వైఎస్ అండతో మంత్రయ్యారు..•బాబు కాళ్లు పట్టుకుంటేనే కేటీఆర్ సిరిసిల్ల ఎమ్మెల్యే అయ్యారు•ప్రజల ఆశీర్వాదంతో వచ్చాను.. వారు నా కాలిగోటికి చాలరు..•హార్డ్‌వర్కర్‌ను.. కష్టపడతా.. నేర్చుకుంటా.. పదిమందికి చెబుతా•కేసీఆర్ ఇచ్చింది చిప్ప.. రూ.8.11 లక్షల కోట్ల అప్పులు..•అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు•20న రాష్ట్ర మంత్రివర్గం భేటీ.. అదే రోజు సభలో బడ్జెట్

నేను హార్డ్‌వర్కర్‌ని. కష్టపడతా.. నేర్చుకుంటా.. నేర్చుకున్న దానిని పది మందికి చెబుతా. గతంలో ఒకరిలా విజనరీ అనో, ఉద్యమకారుడిననో చెప్పుకోను. 2029లో కూడా ఈ ప్రభుత్వమే వస్తుంది. ఈ నాయకత్వమే, ఈ మంత్రివర్గమే కొనసాగుతుంది. మాతోనే తెలంగాణ సుభిక్షమని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుందని, పరిశ్రమలు వస్తాయని, వ్యవసాయం లాభసాటిగా మారుతుందని ప్రజలు నమ్ముతున్నారు.

- సీఎం రేవంత్‌రెడ్డి

బీఆర్ఎస్ నేతలు ఎంత అడ్డం మాట్లాడితే అన్ని దెబ్బలు పడతాయన్నారు. "బరాబర్ అన్నందుకే.. నెత్తి మీద కాలు పెట్టి తొక్కి ఇక్కడికి వచ్చా.. అల్లాటప్పాగా రాలేదు. బరాబర్ 2029లో కూడా తొక్కకపోతే చూడండి.. బీఆర్ఎస్ నాయకులు అంతా కట్టకట్టుకుని రాండి.. తొక్కకపోతే చూడండి.. ఇదే నా సవాలు.. రాసి పెట్టుకోండి.. ఎలా గెలుస్తారో నేను చూస్తా" అని ఘాటుగా హెచ్చరించారు.వయసుతో పాటు ఓపిక ఉండాలని.. ఓపికఉంటేనే అవకాశాలు వస్తాయని రేవంత్ అన్నారు. కుర్చీ వారసత్వంగా రాదని, ప్రజలు ఆశీర్వదిస్తే వస్తుందన్నారు.



9లో..

## ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి డీపీఆర్ ఖరారు

**కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ**



**న్యూఢిల్లీ, మార్చి 18 :** హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తరభాగం డీపీఆర్ ఖరారైందని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. మొత్తం ఆర్ఆర్ఆర్ అభివృద్ధికి డీపీఆర్ తయారుచేసేందుకు కన్సల్టెన్సీని ఆమోదించామని రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ రేణుకాచౌదరి బుధవారం అడిగిన ప్రశ్న కు సమాధానంగా చెప్పారు. జాతీయ రహదారి 65 కింద హైదరా బాద్- విజయవాడ- మచిలీపట్నం సెక్షన్‌లో ప్రస్తుత నాలుగు లైన్ల రహదారిని ఆరు లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ కారిడార్‌గా అభివృద్ధి చేసేందుకు డీపీఆర్ రూపకల్పన జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కారిడార్ వల్ల హైదరాబాద్ నుంచి విజయవాడ/అమరావతికి, మచి లీపట్నం రేవుకు నిరంతర హైస్పీడ్ అనుసంధానం జరుగుతుందని ఆయన చెప్పారు.

# సీఎం రేవంత్ సార్..ఇదేం భాష

**హద్దులు దాటిన అసహనం**

**అసెంబ్లీ వేదికగా రేవంత్ అనుచిత భాష**

**ఈ తొక్కుడు మాటలెందుకు?**



**హైదరాబాద్ , మార్చి18 :** అసెంబ్లీ వేదికగా అసహనంతో, అసందర్భ ప్రేలాపనలతో సీఎం రేవంత్ ప్రసంగం సాగిందనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రతిపక్షం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అనుచిత భాషను వాడటం విమర్శలకు తావిస్తోంది. ఉన్నతమైన శాసన సభలో ఉన్నామని, లైవ్ ద్వారా తెలంగాణ సమాజం అంతా చూస్తున్నదన్న విషయాన్ని మరచి, సీఎం రేవంత్ రెడ్డి స్థాయి మరచి మాట్లాడారు. 'నెత్తి మీద కాలుపెట్టి తొక్కుకుంటూ వచ్చిన, 2029లో మళ్లీ తొక్కుకుంటూ పోత అంటూ సవాల్ విసిరారు. తొక్కుతా.. నార చీరుతా.. అంటూ ఊగిపోయారు. బుధవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రసంగించిన రేవంత్.. బీఆర్ఎస్ నేతలపై దుర్భాషలాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, ఆయన కుటుంబంపై తిట్ల దండకం అందుకొన్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లను ఎందుకు కూలగొడుతున్నారు? 6 గ్యారెంటీలను ఇప్పటివరకు ఎందు కు అమలు చేయలేదు? అని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు ప్రశ్నించారు. అడిగిన ప్రశ్నలకు జవాబు ఇవ్వాల్సిన సీఎం సీఎం రేవంత్‌రెడ్డి తిట్ల దండకం అందుకొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు రాజశేఖర్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు దయాదాక్షిణ్యాలతో పదవులు పొందినట్టు మాట్లాడటం గమనార్హం. అదేవిధంగా మరో మారు గెలిచేది కాంగ్రెస్ పార్టీనేని,బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు వస్తే ముక్కును నేలకు రాస్తానని,మళ్ళీ నేనే సీఎం, ఇదే మంత్రివర్గం అని సవాల్ విసరడం విచిత్రంగా ఉంది.వచ్చే ఎన్నికల కోసం ఇప్పుడే సీఎం రేవంత్ సవాళ్లు విసరడం ఏంటనే విమర్శలు వస్తున్నాయి.ఏది ఏమైనప్పటికీ సీఎం రేవంత్ మరోమారు అదుపులేని ప్రసంగం చేయడం విమర్శలను కొని తెచ్చుకున్నట్లయింది.

**అసెంబ్లీ వేదికగా అసహనంతో, అసందర్భ ప్రేలాపనలతో సీఎం రేవంత్ ప్రసంగం సాగిందనే ఆరోపణలు వస్తు న్నాయి. ప్రతిపక్షం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అనుచిత భాషను వాడటం విమర్శలకు తావిస్తోంది. ఉన్నతమైన శాసన సభలో ఉన్నామని, లైవ్ ద్వారా తెలంగాణ సమాజం అంతా చూస్తున్నదన్న విషయాన్ని మరచి, సీఎం రేవంత్ రెడ్డి స్థాయి మరచి మాట్లాడారు.**

# మొదటి విడతలోనే ప్రతి రైతుకూ భరోసా

**70 లక్షల మంది ఖాతాలకు ఒకే రోజు నగదు బదిలీ**

**తొలిరోజు ఎకరం విస్తీర్ణం వరకు డబ్బుల చెల్లింపు..**

**ఐదెకరాలు పదెకరాలున్నా ఎకరానికి సాయం**

**హైదరాబాద్, మార్చి 18 :** రైతు భరోసా పథకాన్ని గతానికి భిన్నంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఒక రోజు ఎకరం వరకు, రెండోరోజు రెండెకరాలకు, మూడో రోజు మూడెకరాలకు... ఇలా ఆరోహణ పద్ధతిలో కాకుండా ప్రతి రైతుకు మొదటి రోజే పెట్టుబడి సాయం అందేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 22న విడుదలచేసే మొదటి విడతలో ఒకే రోజు 70 లక్షల మందికి రైతు భరోసా చెల్లిస్తారు. అంటే.. మొదటి రోజు ఎకరం విస్తీర్ణం వరకు నగదు బదిలీచేస్తారు. అంటే ఒక రైతుకు రెండెకరాలుంటే.. తొలి విడతలో ఒక ఎకరానికి రైతు భరోసా అందుతుంది. ఐదెకరాలున్నా, పదెకరాలున్నా.. ఒక ఎకరానికి రూ.6 వేలు తొలిరోజు రైతు భరోసా అందుతుంది. ఒక వేళ ఎకరం కంటే తక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు... ఎంత భూమి ఉంటే ఆ లెక్క ప్రకారం రైతు భరోసా చెల్లిస్తారు. ఈ మేరకు



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది.యాసంగి రైతు భరోసాను ఈనెల 22న ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే!



# యుగానికి ఆది ఉగాది

**తెలుగు వారికి**

**నూతన సంవత్సర ఆరంభం**

**ఉగాది కొత్త జీవితానికి నాంది**



**మంథని, మార్చి 18 (జనోదయ):**
ఉగాది ప్రాముఖ్యం చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని నిర్మించడం ప్రారంభించారని నమ్ముతారు. మత్స్యావతారము ధరించిన విష్ణువు సోమకుని సంహరించి వేదాలను బ్రహ్మకప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణ ప్రతీతి. బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్ర మాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడంటారు. అంటే కాల గణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింప చేసాడన్నది పెద్దల భావన. అంతే కాదు వసంత ఋతువు కూడా అప్పుడే మొదలవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషిక్తుడైన దినం కారణంగా ఈ పండుగ ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరొక గాథ."ఉగాది",, "యుగాది" అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. "ఉగ" అనగా నక్షత్ర గమనం. నక్షత్రగమనానికి 'ఆది' 'ఉగాది'.అంటే సృష్టి ఆరంభమైనదినమే "ఉగాది". 'యుగము' అనగా ద్వయము లేక జంట అని కూడా అర్ధము. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం 'యుగం' (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది (సంవత్సరాది) యుగాది అయింది. యుగాది శబ్దానికి ప్రతిరూపమైన ఉగాదిగా వ్యవహృతమైనది.ఒక్క తెలుగు సాంప్రదాయంలోనే కాక మరాఠీలు గుడి పడ్వాగా నూ, తమిళులు పుత్తాండు అనే పేరుతో, మలయాళీలు విషు అనే పేరుతోను, సిక్కులు వైశాఖీగానూ, బెంగాలీలు పొయ్‌లా బైశాఖ్ గానూ జరుపుకుంటారు.

**కూరగాయల వ్యాపారి వినూత్న ప్రయత్నం**

## సంచి తెచ్చుకుంటే కొత్తిమీర ఫ్రీ



**మంథని, మార్చి 18 (జనోదయ):**
పర్యావరణ పరిరక్షణలో తనవంతు బాధ్యతగా మంథనిలో ఓ కూరగాయల వ్యాపారి వినూత్న ప్రచారానికి తెరలేపారు. ఇంటి నుంచి చేతి సంచి (జూట్ లేదా కాటన్ బ్యాగ్) తెచ్చుకున్న వినియోగదారులకు సదరు వ్యాపారి ఒక కొత్తిమీర కట్టను ఉచితంగా అందజేశారు. "పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. పాలిథిన్ కవర్లను నిషేధించి, ప్రతి ఒక్కరూ ఇంటి నుంచే సంచి తెచ్చుకునేలా ప్రోత్సహించడానికే ఈ చిన్న ప్రయత్నం" అని ఆయన పేర్కొన్నారు.

**ఈనెల 31 లోగా**

## ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్సులు చెల్లించాలి

**బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి**



**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 18:**
బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి, దుకాణాల యజమానులు ఇంటి పన్ను బకాయిలు, నీటి కులాయి, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ఈనెల 31లోగా బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లకు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు. ఇంటి పనులను ఆఫీస్ కౌంటర్లో లేదా ఆన్లైన్ విధానంలో http://cdma Cgg gov In/cdmaı arbs/CDMAı PG/PTMenu ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. ఇంటి పన్ను బకాయిలు ఉన్న వారిపై వడ్డీ విధించబడునని తెలిపారు. బకాయిలు చెల్లించినట్లయితే మునిసిపల్ చట్టం ప్రకారం నీటి కులాయిని తొలగించి, ఆస్తులను జప్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీ పరాభవ నామ సంవత్సరంలో

# ప్రతి ఒక్కరు విజయం సాధించాలి

**కాకతీయ హైస్కూల్‌లో**

**ముందస్తు తెలుగు సంవత్సరం వేడుకలు**

**కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి**



**మంథని, మార్చి 18 (జనోదయ):**
తెలుగు సంవత్సరమైనా ఉగాది వేడుకలు కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర వేడుకలను అత్యంత వైభవంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ముందస్తుగా ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఉగాది పచ్చడి, భక్ష్యాలు అందరికీ పంపిణీ చేశారు. తెలుగుదనం ఉట్టిపడేలా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థుల ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తెలుగు సంవత్సరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. సాంప్రదాయ బద్ధంగా ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులందరూ పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. యుగం ప్రారంభమైన సందర్భంగా జరుపుకునే అత్యంత గొప్ప పండుగ ఉగాది అని పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రస్తుత సాంకేతిక రోజుల్లో తెలుగు సంవత్సరాలు మర్చిపోవడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి వాటి యొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవాలని సూచించారు. ఉగాది వేడుకలలో విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా అందజేత



**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 18 :**
బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్మూరి రాంచందర్ ఆదేశాలతో బుధవారం మండలంలోని ఆకెనపల్లి గ్రామంలో ముస్లిం లకు కాంగ్రెస్ నాయకులు రంజాన్ తోఫా ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకెనపల్లి గ్రామ ఉపసర్పంచ్ తోట రవి, వార్డు సభ్యులు మహేశ్వర్, వంజరి లింగమయ్య, వంజరి అశోక్, వేముల రాజేశంలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు పెంచాలి



**-విహెచ్‌పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ -**

**జనోదయ, మందమర్రి మార్చి 18:**
ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల ఆసరా పెన్షన్లు పెంచుతూ బడ్జెట్ కేటాయించాలని పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు 6000 రూ,, , వృద్ధులు, వితంతు, ఒంటరి కోట్లు మహిళలు మిగతా ఆసరా పెన్షన్లు 4000 రూ,,లు వెంటనే అమలు చేస్తూ బడ్జెట్ లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సదరం క్యాంపులో దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాలని, సర్టిఫికెట్ కోసం సదరం క్యాంపుకు హాజరయ్యే దివ్యాంగులకు అర్హత ఉన్నప్పటికి వైకల్య సర్టిఫికెట్లు రద్దు చేస్తున్నారని ఆయన అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. దివ్యాంగులకు బస్సులలో పూర్తి రాయితీ కల్పించాలని, విద్య ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, నిరుద్యోగులకు ప్రభుత్వం ప్రత్యేక ఉపాధిని చూపించాలని, ప్రైవేటు రంగాలలో దివ్యాంగులకు రిజ ర్వేషన్లు అమలు చేయాలని, బ్యాంకు రుణ సౌకర్యాలు కల్పించి కుటీర పరిశ్రమ ఏర్పాటుకు సహకరించాలన్నారు. స్థానిక సంస్థలలో 5%శాతం రిజర్వేషన్ కల్పి ంచాలని, నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించాలని కోరారు.స్థానిక సంస్థలు,మున్సిపల్, కార్పొరేషన్ లలో దివ్యాంగులకు కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి దివ్యాంగునికి పెన్షన్ సౌకర్యం కల్పించి, 2016 దివ్యాంగుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్లలో 5% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్‌లలో ర్యాంపులు ఏర్పాటు చేయాలని, కమర్షియల్ కాంప్లెక్స్ భవనాలలో లిఫ్ట్ సౌకర్యం కచ్చి తంగా ఏర్పాటు చేయాలన్నారు. ఆసరా పెన్షన్లు వెంటనే పెంచాలని,అర్హులైన దివ్యాంగులకు సదరం క్యాంపులో సర్టిఫికెట్లు అందచేయాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం:: 9618616110

# మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట

**మంత్రి కొండా సురేఖ**

**పేద ముస్లింలకు రంజాన్ కానుకల అందజేత**

**జనోదయ, హనుమకొండ, మార్చి 18:**

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో బుధవారం క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ఈద్ కా తోఫా" కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పేద ముస్లింలకు దుస్తులను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రంజాన్ పర్వదినం పరస్పర ప్రేమ, దయ, త్యాగానికి ప్రతీక అని సమాజంలో ఐక్యత, సోదర భావం మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పండుగల సందర్భంగా అవసరమైన సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి మైనారిటీల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కొనియాడిన మంత్రి మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు 3500 "ఈద్ కా తోఫా"లను అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈద్ పర్వదినం అందరికీ శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈద్ కా తోఫాల అందజేత వల్ల నిరుపేద ముస్లింలు పండగను సంతోషంగా ఆనందంగా జరుపుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ.. రంజాన్ మనుషుల్లో మనస్ఫూర్తి, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినమని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే పరస్పర సహకారం అవసరమని, ప్రభుత్వ పథకాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు.




పండుగలు మనలను ఒకటిగా కలిపే వేదికలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫుర్ఖాన్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, చింతాకుల అనిల్ కుమార్ బస్వరాజు కుమార స్వామి ఆర్ డి వో సుమ, డిఎండబ్ల్యూ ఓ రమేష్, బల్దియా డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

---

**బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రధా నమైన ఆలయాలకు ఒక నిర్దిష్ట కాల పరిమితితో ఎంపిక చేసే ఆలయ కమిటీలకు సంబంధించి దేవాదాయ , ధర్మాదాయ శాఖ ఇప్పటివరకు ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో ప్రధాన ఆలయా ల్లో ప్రత్యేక కార్యక్రమాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గత బి ఆ ర్ ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రధాన ఆలయాలకు పదేళ్లపాటు ఆలయ కమిటీలు యధాతథంగా కొనసాగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలం గడుస్తున్నప్పటికీ సంబంధిత దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుండి ఆలయ కమిటీల ఎంపిక కోసం నోటీపికే షన్ వెలువడకపోవడం పట్ల అసహనం వ్యక్తం అవుతోంది.**

# ఆలయ కమిటీలకు మోక్షమెప్పుడు ?

- **నోటిఫికేషన్ విడుదలలో తీవ్ర జాప్యం**
- **అనధికారిక సేవలతోనే నెట్టుకొస్తున్న వైనం**

**జనోదయ, బెల్లంపల్లి, మార్చి 18:**

బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రధానమైన ఆలయాలకు ఒక నిర్దిష్ట కాల పరిమితితో ఎంపిక చేసే ఆలయ కమిటీలకు సంబంధించి దేవాదాయ , ధర్మాదాయ శాఖ ఇప్పటివరకు ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గత బి ఆ ర్ ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రధాన ఆలయాలకు పదేళ్లపాటు ఆలయ కమిటీలు యధాతథంగా కొనసాగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలం గడుస్తున్నప్పటికీ సంబంధిత దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుండి ఆలయ కమిటీల ఎంపిక కోసం నోటీపికేషన్ వెలువడకపోవడం పట్ల అసహనం వ్యక్తం అవుతుంది. బెల్లంపల్లి నియోజకవర్గంలో బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, అతి పురాతన శైవ క్షేత్రంగా గుర్తింపు పొందిన కన్నాల గ్రామపంచాయతీ లోని శ్రీ బుగ్గ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధానమైనవి. ఈ రెండు ప్రధాన ఆలయాలకు ఇప్పటికే నోటిఫికేషన్ వెలువడాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు దృష్టి సారించలేదు. ఈ రెండు ఆలయాల్లో నిత్యం భక్తుల , ప్రముఖుల తాకిడి ఉంటుంది. వీఐపీల సందర్శనలు ఉంటాయి. గత రెండేళ్ల కాలం నుండి ఆలయ కమిటీలు లేకపోవడంతో ప్రత్యేక పర్వదినాల్లో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలోనే వేడుకలను జరిపించాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. బెల్లంపల్లి లోని శ్రీ కోదండ రామాలయం, బుగ్గ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగేవి. రెండేళ్లుగా గత కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు వేడుకలను నిర్వహించాల్సి వస్తుంది. ఈసారి కూడా అదే తరహాలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించేలా ఏర్పాటు చేస్తుండడం గమనార్హం. శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈసారి మహాశివరాత్రి వేడుకలు ఉత్సవ కమిటీ సభ్యుల సహకారంతోనే జరిపించాల్సిన పరిస్థితి తప్పలేదు.



### అనధికారిక సేవలే నిత్యం

కొత్తగా ఏర్పాటు చేసే ఆలయ కమిటీలకు ప్రభుత్వం నుండి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడకపోవడంతో అనధికారిక సేవలే నిత్యం కొనసాగించాల్సి వస్తుంది. బెల్లంపల్లి శ్రీ కోదండ రామాలయం లో కొత్త పాలక వర్గ సభ్యులు ఖరారు కాకపోవడంతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులే ఇక్కడ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ ఏర్పాటు అయితే నిత్యం ఇక్కడ సభ్యులు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది. దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దినాల్లో మాత్రమే ఇక్కడ విధుల్లో కొనసాగుతారు. ఆలయ కమిటీ లేకపోవడంతో దేవాలయ అభివృద్ధి ముందుకు సాగని పరిస్థితి కనిపిస్తుంది. కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నూతన ఆలయ కమిటీ సభ్యులను ఖరారు చేస్తూ రెండు నెలల కిందట స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ సిఫారసు లేఖ ను విడుదల చేశారు. కానీ దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ నుండి ఇప్పటివరకు ఇందుకు సంబంధించి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడ లేదు. దీంతో స్థానిక ఎండోమెంట్ అధికారులు ఆలయ కమిటీ ఎన్నిక కోసం నోటీసు జారి చేయలేదు. నోటిఫికేషన్ వెలువడి స్థానిక ఎండోమెంట్ అధికారుల నుండి నోటీస్ వస్తే తప్ప ఎమ్మెల్యే ప్రతిపాదిస్తూ ఖరారు చేసిన నూతన ఆలయ కమిటీ సభ్యులకు పూర్తి అధికారాలు ఉండవు. ప్రస్తుతం ఇక్కడ కూడా ఉత్సవ కమిటీ సభ్యులు అనధికారికంగానే సేవలందించాల్సి వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రధానమైన ఈ రెండు ఆలయాల్లో నూతన ఆలయ కమిటీల ఏర్పాటుకు త్వరితగతిన నోటిఫికేషన్ జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

# క్యాతనపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం

**జనోదయ ,మందమర్రి మార్చి 18:**

క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేస్తామని బిఆర్ఎస్ సీపీఐ నాయకులు స్పష్టం చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎన్నిక సందర్భంగా అధికార పార్టీ నాయకులు బనాయించిన అక్రమ కేసులో బెయిల్ కోసం బిఆర్ఎస్ సిపిఐ నాయకులు హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు 11 మంది నాయకులకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో నిబంధనల ప్రకారం బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో హాజరై సంతకాలు చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ -సిపిఐ కూటమికి స్పష్టమైన మెజార్టీ ఉన్నప్పటికీ



అధికార పార్టీ అడ్డదారిలో చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు కుట్ర పూరితంగా వ్యవహరించి అక్రమ కేసులు బనాయించిందని మండిపడ్డారు అధికార పార్టీ ఎన్ని అక్రమాలకు పాల్పడిన ప్రజా తీర్పు మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీని బిఆర్ఎస్ సీపీఐ కూటమి దక్కించుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల దాసు, నస్పూరి శివ, గొర్ల సంతోష్, బెల్లం అశోక్ , బెల్లం అరుణ్, సీపెల్లి సాగర్, ఆర్నె సమ్మయ్య, మద్ది శంకర్, కొంగల తిరుపతిరెడ్డి, సుదర్శన్, కామెర దుర్గరాజులు పాల్గొన్నారు.




# హామీల అమలుకు లక్ష సంతకాల సేకరణ

**జనోదయ, మందమర్రి మార్చి 18:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన బీసీ అంశాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింద న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తయినప్ప టికీ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. బీసీల ఓట్ల కోసం హామీలు మేనిఫెస్టోలో చేర్చారని మండిపడ్డారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రధాన హామీలలో మహాత్మ జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు, ప్రభుత్వ సివిల్ పనుల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం, బీసీ సంఘాలకు ఆర్థిక మద్దతు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వర్గీకరణ, జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణం, ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, భారీ బడ్జెట్ కేటాయింపు వంటి అంశాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఈ హామీలను వెంటనే అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖపూరి భీమ్సేన్, వేముల అశోక్, కీర్తి రవి, రామగిరి రాజన్న చారి, ధర్మాజీ సాయి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘనపై
# అడిషనల్ కలెక్టర్‌కు వార్డు కౌన్సిలర్ వినతి పత్రం

**అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్**

**మంథని, మార్చి 18 (జనోదయ):**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో ప్రోటోకాల్‌కు విరుద్ధంగా వ్యవహరించిన మంథని మునిసిపల్ అధికారుల తీరుపై మంథని మునిసిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ పోతర వేణి శ్రీలత జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల మంథని మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల్లో 474 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందిన బోయిన్‌పేట్ 6వ వార్డు కౌన్సిలర్, తనపై జరిగిన అవమానకర వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మార్చి 17న మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీని వాస్ ఆధ్వర్యంలో బోయిన్‌పేట్ పరిధిలోని తెనుగుడెం, గొల్లగూడెం, దుబ్బ గూడెం ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అయితే, ఈ కార్యక్రమానికి సంబంధించి తనకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రొటోకాల్‌ను ఉల్లంఘించారని మండిపడ్డారు. సమాచారం తెలిసిన వెంటనే ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు పారిశుధ్య కార్మికులతో కలిసి పనులను పర్యవేక్షించినప్పటికీ, మున్సిపల్ కార్యాలయం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో తన పేరును ప్రస్తావించకుండా ఉద్దేశపూర్వకంగా విస్మరించారని ఆరోపించారు. ఈ ఘటనలో బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకో వాలని ఆమె డిమాండ్ చేశారు.



# 76 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో
# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఒరగబెట్టింది ఏమీ లేదు

- **దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయండి**
- **దళిత హక్కుల పోరాట సమితి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా**

**జనోదయ :హన్మకొండ**

దళిత హక్కుల పోరాట సమితి రెండవ మహాసభ మార్చి 22 రోజున హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయం బాలసముద్రంలో జరుగును. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పోతురాజు సా రయ్య దళిత హక్కుల పోరాట సమి తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారు పాక అనిల్ కుమార్ సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఇతర నాయకులు పాల్గొ నను న్నారు, బుధవారం హసన్పర్తి మండల కేంద్ర పరిధిలో ఉన్న నాగారం గ్రామంలో మరియు ముచ్చర్ల గ్రామంలో రెండోవ హనుమకొండ జిల్లా మహాసభ జయప్రదంకై విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు గడిచిన కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఒరగబెట్టింది ఏమీ లేదు అని ఆయన మండిపడ్డారు. దళితులపై దాడులు ఆగలేదు. దళితులను చంపుతున్నారు కులం పేరుతో దూషిస్తున్నారు అంటరాని తనమని హింసిస్తున్నారు దళితులకు ఉన్నటువంటి ఆస్తులను కూడా లాగేసుకుంటున్నారు ఇవన్నీ జరుగుతున్న కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టలేకపోతున్నాయి అలాంటివి జరగకుండా అరికట్ట లేకపోతున్నాయి విషయాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. ప్రతి రాష్ట్ర ,కేంద్ర బడ్జెట్లో 20 శాతం నిధులను బడ్జెట్లో దళితులకు కేటాయిం చాలని, కేటాయించిన నిధులను పూర్తిగా దళితుల అభివృద్ధికి దళిత సంక్షేమానికి, ఉపయోగించాలని ఆయన కోరారు. దళితులకు కేటాయించిన నిధులను దారి మళ్లిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు ప్రవేట్ రంగాలలో కూడా




రిజర్వేషన్లు కల్పించాలని పేర్కొన్నారు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చెయ్యాలని మరియు ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ అప్లికేషన్ చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు. దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినటువంటి అంబేద్కర్ హస్తం కింద 12 లక్షల రూపాయలు ఇస్తామని ఇప్పటివరకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టలేదు ఈ అసెంబ్లీ బడ్జెట్లో అంబేద్కర్ హస్తం కింద 12 లక్షల నిధులను ప్రత్యేకంగా దీనికి కేటాయించి దళితుల పక్షపాతిగా ఉండాలని కాంగ్రెస్ పార్టీని ఆయన ప్రత్యేకంగా కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కమూడి రాజు. బండారి ఎలేం ద్ర. బండారి వాన. బండారి పూల. బండారి జయ. మేకల రాజయ్య. మట్టెడ గట్టయ్య. చింతం రాజు. మట్టెడ చిరంజీవి. మట్టెడ నవీన్. ఇల్లందుల స్వామి. జన్ను హరి ఈతదితరులు పాల్గొన్నారు.

# ఆజం జాహి మిల్లు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**వామపక్ష రాష్ట్ర నేతలను కలిసిన జిల్లా నాయకులు**

**-ఆజం జాహి మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలను కలిసిన జిల్లా నాయకులు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి (జనోదయ)**

ఆజం జాహి మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 17వ తేదీన జిల్లా నాయకులు హైదరాబాదులోని రాష్ట్ర వామపక్ష పార్టీల నాయకులను కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు జిల్లా వామపక్ష పార్టీ నాయకులు బుధవారం ఎం సి పి ఐ యు పార్టీ కార్యాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం అనంతరం తెలిపారు. అలాగే భవిష్యత్తు కార్యక్రమాన్ని కూడా చర్చించుకోవడం జరిగిందని వారు తెలిపారు. హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సిపిఎం రాష్ట్ర నాయకురాలు జ్యోతి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు బి ప్రదీప్ ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సిపిఐ ఎంఎల్ నాయకులు గుర్రం విజయ్ కుమార్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు కే రమలను కలవడం జరిగింది.సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రిటైర్డ్ అయిన 318 మంది ఆజం జహీ మిల్లు కార్మికులకు మిల్లు స్థలంలో ఇవ్వాల్సిన పట్టాలు ఇవ్వకుండా జాప్యం చేస్తూ.. కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని వారిచ్చిన వినతి పత్రంలో తెలిపారు. అలాగే మిల్లు కార్మికుల కార్యాలయము నగరానికి చెందిన ఒక వ్యాపారి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని కూల్చి వేశారని దీనిపై నగరంలోని వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల నాయకులు మేధావులు ఆందోళన చేసి అడ్డుకున్నారని తిరిగి అదే స్థలంలో మిల్లు కార్మికులకు కార్యాలయం కట్టించాలని వారిచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులను కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే భాష మియా, సిపిఎం జిల్లా నాయకులు సింగారపు బాబు, ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సిపిఐ ఎంఎల్ నాయకులు బైరబోయిన ఐలయ్య, మిల్లు కార్మికులు కూడా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో ఎం సి పి ఐ యు జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, సిపిఐ జిల్లా నాయకులు గన్నారపు రమేష్, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, నాయకులు రఘుసాల సుమన్, సిపిఐ ఎంఎల్ నాయకులు నాయకులు బైరబోయిన ఐలయ్య, సిపిఎం నుండి ఇనుముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో వరంగల్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

**-గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో వరంగల్**

**-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ)**

రాష్ట్ర బడ్జెట్ లో వరంగల్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ వరంగల్ జిల్లా సమితి సమావేశం గన్నారపు రమేష్ అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యాలయం శివనగర్ తమ్మెర భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత రాష్ట్ర రెండవ రాజధానిగా పేరుగాంచిన వరంగల్ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వరంగల్ అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిచిపోయిందని అన్నారు. ఈ నెల 20న అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్న రాష్ట్ర బడ్జెట్ లో వరంగల్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. విద్యా సంస్థలకు నెలవైన వరంగల్‌లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ ను ఐటీ హబ్ గా అభివృద్ధి చేయాలని, కాకతీయ విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఉన్న వరంగల్ లో ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, సీఎం, మంత్రులు ప్రత్యేక చొరవ చూపి వరంగల్ కు ఐటీ కంపెనీలను తీసుకురావాలని కోరారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పరిశ్రమ పనులన్నీ పూర్తి చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఉత్తర తెలంగాణా కు వైద్యం పరంగా పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎంను మరింత అభివృద్ధి చేయాలని, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సకాలంలో జూన్ నాటికి పూర్తి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వరంగల్ కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం నిధులు కేటాయించిన ప్రభుత్వం పనులను ప్రారంభించాలని, ప్రధానంగా నగరంలో 20 41 మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా రోడ్ల విస్తరణ, స్మార్ట్ వాటర్ డ్రైన్ లు, పార్కులు, పట్టణ సుందరీకరణ, పర్యాటక రంగం అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాల కల్పన వంటి పనులు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం రాష్ట్ర బడ్జెట్ లో కనీసం వెయ్యి కోట్లు కేటాయించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రవి, జిల్లా సహాయ కార్య దర్శులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, అక్కపెల్లి రమేష్, బుస్సా రవీందర్, సంగి ఎలేందర్, చెన్నకేశవులు, జిల్లా సమితి సభ్యులు గుంపల్లి మునీశ్వరుడు, యాకాంబ్ర చారి, రహేలా, జన్ను రవి, చింతకింది కుమారస్వామి, అనంత రెడ్డి, జాన్ పాల్, పరికిరాల రమేష్, మస్క సుదీర్, పార్థసారధి, సువర్ణ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికుల పెన్షన్ పెంపుపై

# ఎంపీ వంశీ కృష్ణ వినతి

**మంథని, మార్చి 18 (జనోదయ):**

పెద్దపల్లి లోక్‌సభ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ బుధవారం జపీఎఫ్ కమిషనర్, కోల్ కంట్రోలర్ సజీష్ కుమార్ ఎన్‌ను కలిశారు.కోల్ మైన్స్ పెన్షన్ పథకం కింద సింగరేణి రిటైర్డ్ కార్మికులకు వస్తున్న తక్కువ పెన్షన్‌పై చర్చించారు. కార్మికుల జీవనోపాధి దృష్ట్యా పెన్షన్ పెంపు అవసరమని కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# ఉగాది సాంస్కృతిక సమ్మేళనం



**మంథని, మార్చి 18 (జనోదయ):**

ఉగాది ఉత్సవాల్లో భాగంగా ముందస్తుగా బుధవారం వయోవృద్ధుల సంక్షేమ శాఖ ప్రణాం డే కేర్ సెంటర్ లో ఉగాది సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించారు.డే కేర్ సెంటర్ ను మంథనిలో ప్రారంభించేసి అన్ని వసతులు కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ఈ సమావేశం ద్వారా నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియడం జరిగింది.ఆరుగురు కవులు నరసింహ చారి, వసుధ, రాణి, అరుణ, గీత , రావికంటి మనోహర్ లకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ మునుకుల మహేందర్ రెడ్డికి, పెద్దపెల్లి జిల్లా పెన్షనర్స్ సహ అధ్యక్షులు రాముడుగు మారుతి నిర్వాహకులు సత్యనారాయణ స్వచ్ఛంద సంస్థల కోఆర్డినేటర్ మేడబోని రాజమౌళి గౌడ్‌లకు సన్మానం చేయడం జరిగినది.

## మంథని మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు ప్రారంభం



**మంథని,18 మార్చి (జనోదయ):**

మంథని మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ ఒడ్నాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ఎంపిక పోటీలలో మూడవ తరగతి చదువుతున్న సుమారు 30 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 28వ తేదీ నుండి పెద్దపెల్లి జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలలో పాల్గొననున్నట్లు ఎంఈఓ దాసరి లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునుకుల మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సురేష్, సోమనపల్లి సర్పంచ్ దామోదర్, వ్యాయామ ఉపాధ్యాయులు కొమ్మోజు శ్రీనివాస్, అవధానుల మాధురి,సిఆర్పి మల్లయ్య పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**పండుగలకు**
**ప్రత్యేక గుర్తింపునిస్తున్న ప్రభుత్వం**
**రంజాన్ పండుగను ముస్లిములు**
**ప్రశాంత వాతావరణంలో**
**సంతోషంగా జరుపుకోవాలి**
**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**జనోదయ, గంగాధర మార్చి 18:**

గంగాధర మండలం మధురానగర్‌లో చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ముస్లింలకు రంజాన్ తోఫాను సిపి గౌస్ ఆలంతో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే మత సామంస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని, రంజాన్ పండుగను ముస్లింలు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా బుధవారం గంగాధర మండలం మధురానగర్‌లో చొప్పదండి నియోజక వర్గంలోని ఆరు మండలాలకు ముస్లింలకు కరీంనగర్ సిపి గౌస్ ఆలంతో కలిసి రంజాన్ తోఫా ను పంపిణీ చేశారు. అనంతరం ముస్లింలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పండుగలకు ప్రత్యేక గుర్తింపునిస్తుందన్నారు. రాష్ట్రంలోని ముస్లింలంతా సంతోషంగా పండుగను జరుపుకోవాలని సదుద్దేశంతో ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ తోఫాను ఇస్తోందన్నారు. కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు**



**జనోదయ , డి. హీరేహాళ్ మార్చి 18**

రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం కూడా సుభిక్షంగా ఉంటుందని గ్రహించిన కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగినదని ఎమ్మెల్యే ప్రభుత్వ కాల్వ శ్రీనివాసులు అన్నారు. 5 రోజుల క్రితం రైతులకు నేరుగా రైతుల ఖాతాలలోకి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ సొమ్ము జమ చేయడం జరిగినది దీనికి సంబంధించి బుధవారం నాడు దొడగట్ట గ్రామంలో ఎమ్మెల్యే ప్రభుత్వ కాల్వ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ సొమ్ము అందుకున్న రైతుల ఇళ్ల వద్దకు నేరుగా వెళ్లి రైతులతో మాట్లాడడం జరిగినది ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొన్నటువంటి సమస్యల గురించి అలాగే ప్రస్తుతం రైతులకు చేకూరుతున్నటువంటి అనేక లబ్ది కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు ఈ కూటమి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి రైతులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారని దానికి అనుగుణంగానే కానీ విని ఎరుగని రీతిలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారని అన్నారు దీనికి అనుగుణంగానే రైతుల శ్రేయస్సును గుర్తుంచుకున్న ప్రభుత్వం రైతులకు విత్తనాలు, ఎరువులు, పంట బీమా, రుణ సదుపాయాలు వంటి సహాయాలను అందిస్తోంది. అలాగే పంటలకు సరైన ధర రావడానికి కనీస మద్దతు ధర కూడా ప్రకటిస్తోంది ఇలా కూటమి ప్రభుత్వం నిరంతరం రైతులకు ఎన్నో పథకాల ద్వారా చేయూతని అందిస్తున్నదని అన్నారు కావున ప్రతి ఒక్కరూ ఈ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉండాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, పార్టీ మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మురడి గంగాధర, ఎంపీటీసీ మల్లికార్జున, దొడగట్ట రామాంజనేయులు, నారాయణస్వామి, లాయర్ రామకృష్ణ,నాయకులు రైతులు అధికారులు పాల్గొన్నారు.

# తిలక్‌నగర్ బస్తీకి కనీస వసతులు కల్పించండి

**- బస్తీ ప్రెసిడెంట్ కే. అనిల్ కుమార్ విజ్ఞప్తి**

**జనోదయ, నల్లకుంట, మార్చి 19:**

తిలక్‌నగర్ బస్తీకి కమ్యూనిటీ హాల్, మహిళా భవన్, జిమ్ ఏర్పాటు చేయాలని బస్తీ ప్రెసిడెంట్ కే. అనిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం తిలక్‌నగర్ బస్తీ ప్రజల సమస్యలపై ఆయన మాట్లాడుతూ తిలక్ నగర్ బస్తీ లో ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్, మహిళా భవన్, యువత కోసం జిమ్, సామాజిక కార్యక్రమాల కోసం ఫంక్షన్ హాల్ నిర్మించాలని పత్రిక ముఖంగా రాజకీయ నాయకులను కోరారు.గత రెండేళ్లుగా తాను తిలక్‌నగర్ బస్తీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని పేర్కొన్న ఆయన, బస్తీలో 400కిపైగా ఇళ్లు ఉన్నప్పటికీ కమ్యూనిటీ హాల్ లేకపోవడం తీవ్ర ఇబ్బందులకు దారితీస్తోందన్నారు. గతంలో ఉన్న చిన్న కమిటీ హాల్‌ను ప్రభుత్వం ఆసుపత్రిగా మార్చిన తర్వాత బస్తీ ప్రజలకు సమావేశాలు, సమస్యల పరిష్కారం, సామాజిక కార్యక్రమాలకు స్థలం లేకుండా పోయిందని తెలిపారు. గత ఐదేళ్లుగా స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన రాలేదన్నారు.బస్తీలో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాలను వెల్లడిస్తూ, లైబ్రరీ భవనం (జీ01), ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన భవనం, బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌ను విద్యాశాఖకు అప్పగించడం, నల్లకుంట వార్డు కార్యాలయం పార్క్, భవనాన్ని ఎంటమాలజీ శాఖకు ఇవ్వడం, ఆధార్ కార్యాలయం, జీహెచ్ఎంసీ కార్యాలయంగా వినియోగిస్తున్న గదులు ఉన్నప్పటికీ బస్తీ ప్రజల అవసరాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో బస్తీ ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే కమ్యూనిటీ హాల్, మహిళా భవన్, జిమ్, ఫంక్షన్ హాల్ వంటి సౌకర్యాలతో కూడిన భవనం నిర్మించాలని కోరారు.



# టిడిపి ఆధ్వర్యంలో రంజాన్ సరుకుల పంపిణీ



**జనోదయ, మందమర్రి మార్చి 18:**

రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ముస్లింలకు టీడీపీ నాయకులు బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మహిళా నాయకురాలు ఎండి షరీఫా మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ సంజయ్ కుమార్ ఆధ్వర్యం లో ముస్లింలకు రంజాన్ పవిత్ర మాస సందర్భంగా పండుగ సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్, పట్టణ మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య, మహిళా ప్రధాన కార్యదర్శి సామ కవిత, మండల నాయకురాలు సుగుణ, మామిడాల భాగ్య, జూపాక ప్రశాంత్, సత్యనారాయణ, కరేడే తిరుపతి, నర్సన్న, రజియా, లక్ష్మి, బబ్బెర భాగ్య, జూపాక. అహల్య, సన, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి సంతాప సభ




**మంథని, మార్చి 18 (జనోదయ):**

మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి 79 వ జయంతి, సంతాప సభను బుధవారం గాంధీ చౌక్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్య ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంతాప సభకు హాజరైన వక్తలు మాట్లాడుతూ రామ్ రెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. రామ్ రెడ్డి మంథని ప్రాంత రైతులు, కార్మికుల గురించి ఎనలేని సేవలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి కుమారులు సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి, మంథని మునిసిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి ప్రముఖ న్యాయవాదులు మాదాడి ప్రభాకర్ రెడ్డి,రఘోత్తం రెడ్డి నాయకులు అనంతరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి మూల సరోజన, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఎన్ఫోర్స్మెంట్ దాడులు

## 16 గ్యాస్ సిలిండర్ల సీజ్

**జనోదయ, బెల్లంపల్లి, మార్చి 18:**

బెల్లంపల్లి పట్టణంలోని మెయిన్ బజార్, కాల్ టెక్స్ ఏరియాలలో బుధవారం ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలను నిర్వహించారు. పలు హోటళ్ల లో అనుమతి లేకుండా వినియోగిస్తున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను పట్టుకుని సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా హోటల్ యజమానులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హోటళ్లకు వినియోగించే సిలిండర్లు మాత్రమే వాడాలని హోటల్ చేయడం సూచించారు. ఈ దాడుల్లో 16 డొమెస్టిక్ సిలిండర్లను పట్టుకొని సీజ్ చేయడంతో పాటు 11 మంది హోటల్ యజమానులపై కేసులు నమోదు చేశారు.

# చెన్నూరు మండలంలో ప్రారంభమైన విశ్వబ్రహ్మనుల మహమ్మాయి అమ్మవారి ఉత్సవాలు

**చెన్నూరు : జనోదయ**

ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ పంచదాయులైన కులస్తులు మహమ్మాయి అమ్మవారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా లాగానే విశ్వబ్రాహ్మణ కులస్తులు అడవికి వెళ్లి తీగదారి పూలను తీసుకువచ్చి అమావాస్య నుండి మూడు రోజులపాటు మహమ్మాయి అమ్మవారు పూజలను ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం అడవి నుండి తీగదారి పూలను విశ్వబ్రాహ్మణ కులస్తులు తీసుకువచ్చారు. వారి వారి ఇంటిలో తీసుకువచ్చిన తీగదారి పూలతో ప్రత్యేకంగా మండపాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్ది మండపంలో మహమ్మాయి అమ్మవారిని ప్రతిష్టించి ఈ మూడు రోజుల పాటు పనులు నిర్వహించకుండా పనిముట్లను కూడా వేసిన మండపంలోనే



పెట్టి పనిముట్లనే దేవతలుగా పూజిస్తారు. తరతరాలుగా వస్తున్న ఆచారాన్ని విశ్వబ్రాహ్మణులు ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీగా భావిస్తారు.అలాగే ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేకంగా తయారుచేసిన పడిని నైవేద్యంగా సమర్పించి మంగళహారతులతో కుటుంబ సభ్యులందరూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉగాది రోజు విశ్వబ్రాహ్మణులు జంధ్యం (గాయత్రి) ధరించడం ఆచారంగా పాటిస్తారు. ఇటు గ్రామాలలో మూడు రోజులతో పాటు పూజలు నిర్వహించి మూడో రోజు ఉద్వాసన పలుకుతారు అలాగే పట్టణంలోనీ విశ్వబ్రాహ్మణ సంఘంలో తొమ్మిది రోజులపాటు మహమ్మాయి అమ్మవారి నవరాత్రులు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలు ఘనంగా నిర్వహిస్తారు.

## పారిశుద్ధ్య కార్మికులకు

# పి పి ఇ కిట్ల అందజేత



**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 18:**

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం బెల్లంపల్లి మండలంలోని పాత బెల్లంపల్లి, కన్నాల గ్రామపంచాయతీల లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తాళ్ల గురజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పి పి ఇ కిట్లను అందించారు. అనంతరం వారికి హెల్త్ చెకప్ చేయించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌తో పాటు ఆరోగ్య సిబ్బంది, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు ఉన్నారు.

# వినియోగదారుల సమస్యలపై తక్షణ చర్యలు




**-వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 18**

వరంగల్ జిల్లా కలెక్టరు కార్యాలయంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు వరంగల్ జిల్లా డీసీఎస్ఓ కిష్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ.. వినియోగదారుల సమస్యలకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకుంటారనీ ముఖ్యంగా ఇప్పుడున్న సమస్య గ్యాస్ అనేది ఇండ్లలోని గ్యాస్ కు ఇట్లాంటి కొడవలేదని వాణిజ్య గ్యాస్ మాత్రమే కొంత నియంత్రణతో పంపిణీ జరుగుతున్నదని ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ఆహార సమస్యలకు గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ కు అదనంగా మరో ఇద్దరు అధికారులు కొత్తగా నియమించడం జరిగింది అని ఇప్పుడు ఫిర్యాదులు ఇంకా తొందరగా పరిష్కరింపబడతాయని అన్నారు. రవాణా శాఖ అధికారులు మరియు ఇతర అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. తర్వాత ముఖ్య అతిథి అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ గణేష్ మాట్లాడుతూ.. అన్ని అనారోగ్య సమస్యలకు తెల్లని ఆహార పదార్థాలు మూల కారణమని మళ్లీ మనం పూర్వపు ఆహార పద్ధతులు అనగా సిరి ధాన్యాలు మరియు వేపుడు లేని పదార్థాలు తిని ఆరోగ్యాలు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బేకరీ కి సంబంధించిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని అవి మైదా పిండితో మరియు ఇతర రంగులు వేసిన క్యాన్సర్ కారకాలైన వాటితో తయారు చేస్తారని అందుకే బర్గర్లు పిజ్జాలు రుచి కోసం తిని అనారోగ్యాల పాలు కావద్దని అట్లే కృత్రిమమైన పాలను వాడొద్దని కోరినారు. తర్వాత తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల అధ్యక్షులు శంకర్ లాల్ చోరస్య మాట్లాడుతూ.. బి ఐ ఎస్ కేరియాప్ ద్వారా బంగారం నాణ్యత ను తెలుసుకోవచ్చని అట్లే అగ్ మార్క్ ద్వారా ఆహార పదార్థాల విత్తనాల పారిశ్రామిక ఉత్పత్తుల ఐ ఎస్ ఐ ద్వారా అన్ని రకాల స్టాండర్డ్ క్వాలిటీ లను గుర్తించవచ్చని అట్లాంటి వాటిని వినియోగదారులు కొనాలని ఇతర వాటిని కొని మోస పోవద్దని కోరినాడు. చివరగా డీఎస్ఓ మాట్లాడుతూ.. అందరి ఫిర్యాదులు మరియు సలహాలను తప్పకుండా అధికారుల ద్వారా పరిష్కరిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఎం సంధ్యారాణి, గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ మనోహర్, అగ్రికల్చర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు మొదలైన అధికారులు పాల్గొని ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిసిబిసి జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్, ఓరుగల్లు మండలి అధ్యక్ష కార్యదర్శులు దామోదర్, యుగంధర్, శ్రీనివాసరావు, కాళిదాసు, పూర్ణచందర్ సత్యనారాయణ, బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకట్ స్వామి, ఎర్రబోయిన రాజశేఖర్, మిల్లర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, సత్యనారాయణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# జీతాలు తీసుకుంటూ.. సభకు రారా?

## కేసీఆర్‌పై రేవంత్ మండిపాటు

- గవర్నర్ ప్రసంగం భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్
- ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు ఎందుకు రాలేదు
- నియంత పోకడలను అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు
- రాజులు పోయినా, రాజ్యాలు పోయినా... కొందరిలో రాచరిక పోకడలు మాత్రం పోలేదు

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం రాష్ట్ర అభివృద్ధికి ఒక మార్గదర్శిగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. ఈరోజు(బుధవారం) అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్తు ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.**



**హైదరాబాద్, మార్చి 18 :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం రాష్ట్ర అభివృద్ధికి ఒక మార్గదర్శిగా నిలిచిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. బుధ వారం అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చా రు. భవిష్యత్తు ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునా ది వేసిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానిం చారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచన కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ట ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసనసభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిం చిన సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాం క్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. రాజులు పోయినా, రాజ్యాలు పోయినా... కొందరిలో రాచరిక పోకడలు మాత్రం పోలేదని విమర్శిం చారు. కానీ ఇప్పుడు ప్రజా స్వామ్యంలో ప్రజలే రాజులుగా మారి ప్రజాస్వామ్య పద్ధతిలో నాయకులను ఎన్నుకుంటున్నారని చెప్పుకొచ్చారు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారని తెలిపారు. ప్రజలే తప్పు చేశారని అనుకుంటు న్నారని అన్నారు. నియంత పోకడలను అనుసరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆగ్రహించారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి ప్రదర్శించారని ధ్వజమెత్తారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ. 1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీకి కేసీఆర్ హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై సరైన నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సూచించారు.ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభ వాలుగా మార్చుకుంటూ భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. నెహ్రూ తీసు కున్న ప్రణాళికలతోనే ఇవాళ దేశం ఈ పరిస్థితుల్లో ఉందని తెలిపారు. మొదటి తరంలో నెహ్రూ- ఇందిరాగాంధీ గొప్ప విధానాలు తీసు కువచ్చారని ఉద్ఘాటించారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక గతిని మార్చిన ఘనత పీవీ నరసిం హారావుదని తెలిపారు. 1990 నుంచి 2020 వరకు 30 ఏళ్లు పీవీ నరసిం హారావు నుంచి మన్మోహన్ సింగ్ వరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏఐ సునామీ రాబోతుందని, దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించాలో గవర్నర్ ప్రసంగంలో వివరించారన్నారు.

# పది విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జనోదయ, బెల్లంపల్లి, మార్చి 18:**





పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు పరీక్షా కేంద్రాలతో పాటు నూతనంగా నిర్మిస్తున్న విద్యాలయాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా బెల్లంపల్లి బజార్ ఏరియా జిల్లా పరిషత్ హై స్కూలు సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షల కోసం జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు ,విద్యుత్తు, ఫ్యాన్లు, మూత్రశాలలు, అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బెల్లంపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డితో కలిసి సందర్శించారు. అక్కడ చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణం, భోజనశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వారి అభ్యాసర సామర్థ్యాలను పరీక్షించారు. వేసవికాలంలో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతుల ద్వారా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించాలని, అర్థమయ్యే రీతిలో సబ్జెక్టులను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం బెల్లంపల్లి రాంనగర్ బస్తీలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని కోరారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వివరించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. కలెక్టర్ తనిఖీ చేస్తున్న సమయంలో ఇలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన టైపిస్టుపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ నిర్మిస్తున్న ప్రహరీ గోడ, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యాలయంలో ఆరో ప్లాంట్ ను పరిశీలించి విద్యార్థినిలకు శుద్ధమైన త్రాగునీటిని అందించేలా చూడాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని సూచించారు.

### సీఎస్ రామకృష్ణారావు

# ఉద్యోగ కాలం పొడిగింపు

**మరో 3 నెలల పాటు అవకాశమిస్తూ కేంద్రం ఉత్తర్వులు**



**హైదరాబాద్, మార్చి 18 :** ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు ఉద్యోగకాలాన్ని మరోసారి పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. వాస్తవానికి సీఎస్ రామకృష్ణారావు ఈ నెల 31తో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. అయితే మూడు నెలల పొడిగింపుతో ఆయన జూన్ వరకు ఉద్యోగంలో కొనసాగనున్నారు. సీఎస్ రామకృష్ణారావుకు ఉద్యోగ కాలం పొడిగించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నిరుడు ఏప్రిల్‌లో ఆయన ఉద్యోగ కాలాన్ని ఏడు నెలలపాటు పొడిగించింది. వాస్తవానికి నిరుడు ఏప్రిల్‌లో సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన ఆగస్టులో ఉద్యోగ విరమణ కావాలి. అయితే ఆయన ఉద్యోగ కాలాన్ని ఏడు నెలల పొడిగింపుతో ఇప్పటివరకు కొనసాగారు. తాజాగా మరోసారి మూడు నెలలు పొడిగించడంతో జూన్ నెలాఖరు వరకు ఆయన సీఎస్‌గా కొనసాగనున్నారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 .... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673

బీఆర్ఎస్ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారని, అధికారం పోయినా.. అహంకారం మాత్రం తగ్గలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు ఓడించి పక్కన కూర్చోబెట్టినా నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రైజింగ్‌ను వెకిలి చేస్తున్నవారికి.. రావణాసురుడికి పట్టిన గతే పడుతుందన్నారు. బుధవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం మాట్లాడారు.

# సవాల్

నేను హార్డ్‌వర్కర్‌ని. కష్టపడతా.. నేర్చుకుంటా.. నేర్చుకున్న దానిని పది మందికి చెబుతా. గతంలో ఒకరిలా విజనరీ అనో, ఉద్యమకారుడిననో చెప్పుకోను. 2029లో కూడా ఈ ప్రభుత్వమే వస్తుంది. ఈ నాయకత్వమే, ఈ మంత్రివర్గమే కొనసాగుతుంది. మాతోనే తెలంగాణ సుభిక్షమని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుందని, పరిశ్రమలు వస్తాయని, వ్యవసాయం లాభసాటిగా మారుతుందని ప్రజలు నమ్ముతున్నారు.

- సీఎం రేవంత్‌రెడ్డి

బీఆర్ఎస్ నేతలు ఎంత అడ్డం మాట్లాడితే అన్ని దెబ్బలు పడతాయన్నారు. "బరాబర్ అన్నందుకే.. నెత్తి మీద కాలు పెట్టి తొక్కి ఇక్కడికి వచ్చా.. అల్లాటప్పాగా రాలేదు. బరాబర్ 2029లో కూడా తొక్కకపోతే చూడండి.. బీఆర్ఎస్ నాయకులు అంతా కట్టకట్టుకుని రాండి.. తొక్కకపోతే చూడండి.. ఇదే నా సవాలు.. రాసి పెట్టుకోండి.. ఎలా గెలుస్తారో నేను చూస్తా" అని ఘాటుగా హెచ్చరించారు.వయసుతో పాటు ఓపిక ఉండాలని.. ఓపికఉంటేనే అవకాశాలు వస్తాయని రేవంత్ అన్నారు. కుర్చీ వారసత్వంగా రాదని, ప్రజలు ఆశీర్వదిస్తే వస్తుందన్నారు.



## •వచ్చే ఎన్నికల్లో గెలిచేది మేమే

## •బరాబర్ నేనే సీఎం..ఇదే మంత్రివర్గం

**•బీఆర్ఎస్ నాయకులు అంతా కట్టకట్టుకుని రాండి.. ఇదే నా సవాలు.. రాసి పెట్టుకోండి.. ఎలా గెలుస్తారో నేను చూస్తా •అధికారం పోయినా.. అహంకారం తగ్గలేదు..•కుర్చీలో కూర్చోవాలనే యావ ఉంటే ఏదో ఒక పేపర్ తీసుకుని నా దగ్గరకు వచ్చి పక్కన కూర్చోండి.. నేను చాలా లిబరల్..•సభ జరగనప్పుడొచ్చి సీఎం కుర్చీలో కూర్చుని ఆనందించండి•వార్డ్ సభ్యుడైనా కాలేని హరీశ్.. వైఎస్ అండతో మంత్రయ్యారు..•బాబు కాళ్లు పట్టుకుంటేనే కేటీఆర్ సిరిసిల్ల ఎమ్మెల్యే అయ్యారు•ప్రజల ఆశీర్వాదంతో వచ్చాను.. వారు నా కాలిగోటికి చాలరు..•హార్డ్‌వర్కర్‌ను.. కష్టపడతా.. నేర్చుకుంటా.. పదిమందికి చెబుతా•కేసీఆర్ ఇచ్చింది చిప్ప.. రూ.8.11 లక్షల కోట్ల అప్పులు..•అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు•20న రాష్ట్ర మంత్రివర్గం భేటీ.. అదే రోజు సభలో బడ్జెట్**

**హైదరాబాద్, మార్చి 18 :** బీఆర్ఎస్ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారని, అధికారం పోయినా.. అహంకారం మాత్రం తగ్గలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజలు ఓడించి పక్కన కూర్చోబెట్టినా నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రైజింగ్‌ను వెకిలి చేస్తున్నవారికి.. రావణాసురుడికి పట్టిన గతే పడుతుందన్నారు. బుధవారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సీఎం మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని తెలిపారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదగడానికి అవసరమైన విశిష్ఠ ప్రణాళిక అని పేర్కొన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల ఆశీర్వాదంతో 2034 వరకూ ఇదే మంత్రి వర్గం అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, పరిశ్రమలు వస్తాయని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని రేవంత్ భరోసా ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా 2023 డిసెంబరు 1 నుంచి కేసీఆర్ తీసుకున్న వేతనం ఒక కోటి ఆరు లక్షల యాభై ఆరు వేల ఆరు వందల డెబ్బై నాలుగు రూపాయలని రేవంత్ సభ సాక్షిగా తెలిపారు. అసెంబ్లీ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో ప్రధాన ప్రతిపక్ష నేత వస్తారనుకున్నామని, కొత్త గవర్నర్‌కు శుభాకాంక్షలు చెబుతారని భావించామని, అయినా ఆయన సభకు రాలేదని విమర్శించారు. విధులకు హాజరు కాకుండా జీతభత్యాలు పొందేవారిపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ సభకు వచ్చి తెలంగాణ అభివృద్ధికి సలహాలు, సూచనలు చేయాలని కోరారు. రాజులు పోయినా, రాజ్యాలు పోయినా కొందరిలో రాచరిక పోకడలు పోలేదని వ్యంగ్యంగా అన్నారు.ప్రతిపక్ష సభ్యులకు సీఎం కుర్చీలో కూర్చోవాలనే యావ బాగా ఉందన్న రేవంత్.. కావాలంటే, సభ లేని సమయంలో వచ్చి కూర్చోవచ్చంటూ ఎద్దేవా చేశారు. లేదా, సభ జరిగే సమయంలోనైనా ఏదో ఒక పేపర్ తీసుకుని వచ్చి తన పక్కన కాసేపు కూర్చుని పోవచ్చునని, తాను చాలా లిబరల్‌గా ఉంటానని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్నిచూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. ఓఆర్ఆర్ లీజును రద్దు చేస్తామని, అవసరమైతే అవినీతికి పాల్పడిన వారిని లోపల కూడా వేస్తామని ప్రకటించారు. వార్డు సభ్యుడిగా కూడా గెలవని హరీశ్ రావు.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతోనే మంత్రి అయ్యారని, చంద్రబాబు కాళ్లు పట్టుకుంటే.. కేటీఆర్ సిరిసిల్ల నుంచి ఎమ్మెల్యే అయ్యారని ఎద్దేవా చేశారు. హరీశ్, కేటీఆర్ ద్రోహులని, తాను ప్రజల ఆశీర్వాదంతో, స్వశక్తితో రాజకీయాల్లో ఎదిగానని.. తట్ట, మట్టి పని చేసి ప్రజల నుంచి వచ్చిన నాయకుడినని గుర్తు చేశారు. వారు తన కాలి గోటికి కూడా సరిపోరన్నారు. బీఆర్ఎస్ నేతలు ఎంత అడ్డం మాట్లాడితే అన్ని దెబ్బలు పడతాయన్నారు. "బరాబర్ అన్నందుకే.. నెత్తి మీద కాలు పెట్టి తొక్కి ఇక్కడికి వచ్చా.. అల్లాటప్పాగా రాలేదు. బరాబర్ 2029లో కూడా తొక్కకపోతే చూడండి.. బీఆర్ఎస్ నాయకులు అంతా కట్టకట్టుకుని రాండి.. తొక్కకపోతే చూడండి.. ఇదే నా సవాలు.. రాసి పెట్టుకోండి.. ఎలా గెలుస్తారో నేను చూస్తా" అని ఘాటుగా హెచ్చరించారు. వయసుతోపాటు ఓపిక ఉండాలని.. ఓపికఉంటేనే అవకాశాలు వస్తాయని రేవంత్ అన్నారు. కుర్చీ వారసత్వంగా రాదని, ప్రజలు ఆశీర్వదిస్తే వస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా.. ఎవరు అడ్డుపడినా.. ముందుకు వెళ్లాలనే ప్రభుత్వం నిర్ణయించుకుందని సీఎం తేల్చిచెప్పారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ నగరం.. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాల్లా కాకూడదనే ఉద్దేశంతోనే క్యూర్ ప్రణాళికలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాజధాని నగరంలో ఆక్రమణకు గురైన చెరువులన్నింటినీ కాపాడుతున్నామని, ఇందుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో చెరువుల ఆక్రమణకు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్వోసీలు జారీ చేశారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ మాఫియా ఆక్రమణల్ని తొలగిస్తుంటే కూడా ప్రభుత్వంపై ఆగ్రహిస్తే తాము ఏం చేయాలని ప్రశ్నించారు. మూసీలో బఫర్ జోన్, రివర్ బెడ్‌లో 10 వేల ఆక్రమణలు ఉన్నాయని నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చెప్పిన విషయాలను ప్రస్తావించారు. మూసీ ప్రక్షాళన ద్వారా ప్రపంచ స్థాయి ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసుకుందామని చెబితే విపక్ష నేతలు వినట్లేదన్నారు. గతంలో ఉప్పల్ భగాయత్‌లో వారు చేసిన అభివృద్ధిపై నిజనిర్ధారణ కమిటీని వేయమంటే ఇప్పుడే వేస్తానన్నారు.ప్రజల భవిష్యత్తు కోసం తాము ప్రకటించిన విజన్.. కొద్ది మందికి పాయిజన్‌గా మారి బాధపెడుతోందని సీఎం వ్యాఖ్యానించారు. అధికార పార్టీని విమర్శించడం సహజమే అయినా.. బీఆర్ఎస్ నేతలు పరిధి దాటి విషం కక్కుతున్నారన్నారు. ఆ విషాన్ని శివుడి లెక్క కంఠంలో దాచుకునే శక్తి తనకు ఉందన్నారు. కుళ్లుతో కుంగి, నశించే వారిని ఎవరు కాపాడలేరని.. వారి రోగాలకు ఆరోగ్యశ్రీలో కూడా చికిత్స లేదని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేకి మాటలు, మూటలు, మాయ మాటలు.. ఈ మూడు విషయాలనే తారక మంత్రంగా ఆయన తండ్రి నేర్పారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడంలో బీఆర్ఎస్ నేతలు పీహెచ్‌డీ చేశారన్నారు. వారి సలహాలు మాంసం తిని, మద్యం మత్తులో మంత్రాలు చదివినట్లు ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజల కోసం.. ప్రణాళికలు తయారు చేసి.. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చి.. తొలి విడతలో 1 ట్రిలియన్, రెండో విడతలో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తామన్నారు.బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా నెలకు రూ.5 కోట్లు ఖర్చుచేసి అబద్ధాలు ప్రచారం చేస్తోందని రేవంత్ ఆరోపించారు. అబద్ధాల లైవ్ పోతే రూ.10, దానికి లైక్ కొడితే 50, కామెంట్ చేస్తే రూ.100 పంచుతోందన్నారు. నగదుకు నజారానా పెట్టి.. నూతన భట్రాజుల్లా తయారయ్యారని వ్యాఖ్యానించారు. 'మీ నాన్న మీకు గొప్ప ఫాంహౌస్, పత్రిక, టీవీ అన్నీ ఇచ్చాడు. కానీ, తెలంగాణ ప్రజలకు ఏమిచారు? చిప్ప, రూ.8 లక్షల కోట్ల అప్పు తప్ప!' అని కేటీఆర్‌నుద్దేశించి రేవంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం సోనియమ్మ దయతో వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలోనే చెప్పారని, ఆయన మాటలకు కూడా వీళ్లు వ్యతిరేకమా? అని ప్రశ్నించారు. విజన్ 2047లో భాగంగా రేర్ (గ్రామీణ వ్యవసాయ ప్రాంతం)లో ఉన్న లక్ష చదరపు కిలోమీటర్లను వ్యవసాయపరంగా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. పంట మార్పిడి ఎలా? పంటల మార్పిడి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఇప్పుడు కేటీఆర్ వెనక కూర్చున్న ఎమ్మెల్యే (కౌశిక్‌రెడ్డి) తన దగ్గర ఉన్నప్పుడు బాగానే ఉన్నారని, ఇప్పుడిలా చంపండి.. నరకండి.. కుప్పలేయండి అనే భాష నేర్చుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ వాళ్లు డ్రగ్స్, పబ్స్‌కి యువతను అంకితం చేశారని, తాము క్రీడా విధానాలు తెచ్చామని తెలిపారు. "ఫుట్‌బాల్‌లో దిగ్గజమైన మెస్సీ తీసుకొస్తే విమర్శలా? వాళ్ల డ్రగ్స్ లోకల్‌ప్లేయర్స్ నిన్న ఇక్కడ ఫాంహౌస్‌లో దొరికారు కదా?" ప్రశ్నించారు. తాము మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం కల్పించామని, బీఆర్ఎస్‌లో మాత్రం సొంతింటి ఆడబిడ్డ కన్నీరు పెట్టి వీధిలోకి వచ్చిందని రేవంత్ అన్నారు. "నీ సొంతింటి ఆడబిడ్డను లిక్కర్ రాణి అని నీ పక్కన కూర్చున్నోళ్లే అన్నారు. సోదరుడిగా చీమ కుట్టినట్లు ఉండదా? ఈ ఒక్క ఉదాహరణ చాలు మీ శైలి ఏంటో చెప్పడానికి" అని ఎద్దేవా చేశారు. సీఎం సహాయనిధిని బీఆర్ఎస్ వాళ్ల చుట్టాలు, కావాల్సిన వాళ్లకు ఇచ్చి చెక్కులు కూడా వాళ్ల ఖాతాల్లోనే వేసుకుని దొంగిలించిన దొంగలని ఆరోపించారు. "మీకు వచ్చే ఎన్నికల్లో వంద నియోజకవర్గాల్లో డిపాజిట్ వస్తే ముక్కు నేలకు రాస్తా. సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట ఎక్కడా వివక్ష చూపకుండా ఇళ్లు మంజూరు చేశాం. రాష్ట్రంలో ఇప్పటివరకు 5100 కోట్లు ఎవరు పనిచేసుకుంటే వారి ఇళ్ల నిర్మాణం కోసం టకా టకా పడేటట్లు చేశాం. రూ.18 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. రేపు 22న మళ్లీ మొదలుపెడుతున్నాం. సన్నవడ్లకు బోనస్‌గా రూ.1940 కోట్లు ఇచ్చాం. ఇవి మా గ్యారంటీలు. అమలుచేశాం" అని సీఎం వివరించారు.రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరికీ శుభం కలగాలని సీఎం ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో కాలం కలిసి రావాలని, సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని సీఎం అభిలషించారు.

---

## శ్రీ సాయి విజ్ఞాన భారతి లో తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలు



**జనోదయ, హనుమకొండ, మార్చి 18:**వరంగల్ జిల్లా 14వ డివిజన్ మణికంఠ కాలనీ లోని శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ నందు తెలుగు నూతన సంవత్సరం పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పండుగ అనేది షడ్రుచుల సమ్మేళనం అని షడ్రుచులు అనగా తీపి, చేదు,కారం, వగరు,పులుపు ,ఉప్పు అన్నింటి కలయికతో తయారు చేసే ఉగాది పచ్చడి ఎంతో ప్రాముఖ్యతతో కూడినది దీని అర్థం ప్రజలంతా ఉగాది పచ్చడి లాగా కుల మత తారతమ్య భేదం లేకుండా కలిసిమెలిసి ఉండాలని అర్థం. ఉగాది రోజున పంచాంగ శ్రవణం కూడా చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం ఉగాది రోజున పంచాంగ శ్రవణం ద్వారా ప్రతి వ్యక్తి ఈ సంవత్సరం తన జీవితంలో జరిగే మార్పులను గురించి తెలుసుకునే అవకాశం లబిస్తుంది కనుక పంచాంగ శ్రవణం అనేది కూడా ఉగాది పండుగలో ఒక భాగం అని అలాగే దేశ ప్రజలదరూ ఈ పరాభవ నామ సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తాము కోరుకుంటున్నట్లు శశిధర్ రెడ్డి తెలిపారు. అలాగే తమ పాఠశాల విద్యార్థులచే ఉగాది పచ్చడి తయారు చేయించి వారికీ తినిపించి ఉగాది ప్రాముఖ్యతను వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని బృందం ఎస్. స్వాతి,ఎం రాధా,రిజ్వానా ఫాతిమా,శ్రావణి,లతాశ్రీ, విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**జనోదయ, హనుమకొండ, మార్చి 18:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా కుటుంబంతో పాటు గ్రామాభివృద్ధి సా ధించడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి సంస్కృతి విహార్ లో కాకతీయ మహిళా సమైక్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలు గత 20 సంవత్సరాలలో కంటే ఆర్థిక ప్రగతిని సాధిస్తున్నారని అన్నారు. కాకతీయ మహిళా సమాఖ్య ద్వారా ఒక లక్ష 16 వేల 576 సభ్యులు ఉండటం, బ్యాంకు లింకేజీ రుణాలు 460 కోట్ల రూపాయలు పొందడం హర్శణీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళా సమాఖ్యలకు కల్పిస్తున్న వివిధ పథకాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం సంతోషకరమని అన్నారు. కాకతీయ మహా సమాఖ్య భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను,తహసిల్దార్ కిరణ్ కుమార్, కాకతీయ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షులు సుమలత, కార్యదర్శి సుజాత, గ్రామ సమాఖ్య సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి ఎనక్లేవ్ పార్క్ అభివృద్ధి పనుల పరిశీలన

### -స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ



**జనోదయ శేరిలింగంపల్లి , మార్చి 18:** మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్ కాలనీలో గల పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జిహెచ్ఎంసి అధికారులతో పాటు కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్కును స్థానికులు, వృద్ధులు, పిల్లలు సౌకర్యవంతంగా వినియోగించుకునేలా అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనులు చేపట్టినట్లు తెలిపారు. పార్కులో వాకింగ్ ట్రాక్, బెంచీలు, లైటింగ్ సదుపాయాలు, గ్రీనరీ, పిల్లల ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్కుల అభివృద్ధి వల్ల ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంతో పాటు కాలనీ అందం పెరుగుతుందని పేర్కొన్నారు.పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అట్టేపల్లి రామ ప్రభు, కాలనీ వాసులు కెఎల్ఎన్ స్వామి, హనుమయ్య చౌదరి, రాజేంద్ర ప్రసాద్, నరసింహ రెడ్డి, వీరఆంజనేయులు, నరసింహ రావు నాయుడు, ప్రతాప్ రెడ్డి, జిహెచ్ఎంసి యూబిడి అధికారి కుర్మయ్య, వర్క్ ఇన్స్ పెక్టర్లు జగదీష్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.